అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

సంపుటి - 2 సంచిక - 215 ఆదివారం 16 నవంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



5

## పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

## సిఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటుకు విన్ గ్రూప్ ఆసక్తి



2లో


# బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు

**అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు**

**కుల రాజకీయాలను తిరస్కరించింది**

**సూరత్ బహిరంగ సభలో ప్రధాని**

**నర్మదా,,నవంబర్15(జర్నలిస్ట్ వార్త):** వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సా ముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదా లో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని మిగతా2లో...



# కూరగాయల సాగుకు ప్రోత్సాహం

● కొత్తగా 10 వేల ఎకరాల్లో సాగు ● రైతులపై రూ.9,600 నేరుగా సబ్సిడీ ● రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు!

**హైదరాబాద్,నవంబర్15(జర్నలిస్ట్ వార్త):** రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది.



వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును మిగతా2లో...

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్
- సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్



2లో

## 'ఐ-బొమ్మ' నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్టు




**14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు**

ఫ్రాన్స్ నుంచి వచ్చిన ఇమ్మడి రవి

కూకట్‌పల్లిలోని అతని ఫ్లాట్‌లో అదుపులోకి తీసుకున్న పోలీసులు

# ఐక్యరాజ్యసమితి లో సంస్కరణలు అవసరం

**మరింత పారదర్శకంగా పని చేయాలి**

**ఐరాసా భారత రాయబారి పర్వతనేని హరీశ్**

**ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి**

**15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు..?**



**న్యూఢిల్లీ,నవంబర్15(జర్నలిస్ట్ వార్త):**ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హోదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి ఛైర్ హోదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతా మండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో మిగతా2లో...



## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

**2030 నాటికి రాష్ట్రాన్ని ఆదిశగా తీర్చిదిద్దుతాం**

**ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,నవంబర్15:** గచ్చిబౌలి ఐఎస్బీ లో సమ్మిట్‌ను కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌బీ, ముంజాల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ కలిసి నిర్వహించిన 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ.. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మిగతా2లో...

## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం



2లో



## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు


- హరీష్ రావు పార్టీకి మోసం చేస్తున్నాడు
- మరో బాంబు పేల్చిన కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,నవంబర్15(జర్నలిస్ట్ వార్త):** ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలొదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్విట్ పెట్టిన విషయం తెలిసిందే.

## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

**బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి**

**మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం**



**హైదరాబాద్,నవంబర్15(జర్నలిస్ట్ వార్త):**విజ యం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయి జాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకు ంటామని ప్రకటించారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..



# బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీరెనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

# ఐరాసాలో సంస్కరణలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండ్టే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు."ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఆఫ్రికా ఖండానికి ఆ అవకాశమిస్తే భారత్ తప్పకుండా సహకరిస్తుంది. చాలా ప్రపంచ దేశాలు కూడా ఇదే కోరుకుంటున్నాయి. యావత్ ప్రపంచాన్ని కలుపుకుపోయే, సమర్థమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు."భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి. నివేదికను ఆ కోణంలోనే విశ్లేషణాత్మకంగా తయారు చేయించాలి" అని పర్వతనేని హరీశ్ కోరారు.

# విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ది చెబుతారని హెచ్చరించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ది చెబుతారని హెచ్చరించారు.

# 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

వేగవంతమైన మార్పులను తెలంగాణ తనకు అనుకూలంగా మార్చుకునే దిశగా పనిచేస్తుందన్నారు. ప్రపంచంలో గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని, ఇది తెలంగాణకు పెద్ద అవకాశమని అన్నారు. గతేడాది దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5 లక్షల కోట్లను దాటడం, రక్షణ ఎగుమతులు 12 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ శక్తిని సూచిస్తోందని వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం కీలక భాగం కానుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కి పైగా అంతర్జాతీయ, జాతీయ ఏరోస్పేస్ డిఫెన్స్ కంపెనీలు, 1,500కి పైగా ఎంఎస్ఎంఈలు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి తీసుకెళ్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023-24లో రూ.15,900 కోట్లుగా ఉండగా, 2024-25లో తొలి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల విజయాన్ని చూపిస్తోందని మంత్రి చెప్పారు. ఆదిభట్లలో టాటా, సాఫ్రాన్ రూ.425 కోట్ల విలువైన యంత్రాంగం ఇటీవల ప్రారంభమైందని, త్వరలోనే జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ రూ.800 కోట్లతో యూఏవీ తయారీ కేంద్రం, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ రూ.500 కోట్లతో డిఫెన్స్ ఫెసిలిటీ కూడా ప్రారంభంకాను న్నాయని వెల్లడించారు. ఇంకా పలువురు దిగ్గజ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయని మంత్రి తెలిపారు.

# బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో తాజాగా.. మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు. జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్ నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకొవాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకిపారేశారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు.. హరీష్ రావు..రైతుల్ని కూడా బలిపశువును చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ను మార్చారని ఎద్దేవా చేశారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టిందని కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు తప్పిదాల వల్ల.. కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు బీడు బారిపోతున్నాయన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో మెదక్ జిల్లారైతులకు చుక్క నీరుకూడా లభించలేదన్నారు. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డికు సంబంధాలు ఉన్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో ప్రశ్నించే శక్తిగా జాగృతి పనిచేస్తునే ఉంటుందని కల్వకుంట్ల కవిత తెల్చి చెప్పారు.

# తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

**హైదరాబాద్,నవంబర్15(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్‌సైట్ హ్యాకింగ్‌పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

# 'ఐ-బొమ్మ' నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్టు

## 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు



**న్యూఢిల్లీ నవంబర్15(జర్నలిస్ట్ వార్త):**
దేశవ్యాప్తంగా విడుదలైన సినిమాలను, ఓటీటీ కంటెంట్లను గంటల్లోనే పైరసీ చేసి విడుదల చేస్తున్న 'ఐ-బొమ్మ' నిర్వాహకుడు ఇమ్మడి రవికి హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టు రెండు వారాల రిమాండ్ విధించింది. కూకట్‌పల్లిలోని ఒక ఫ్లాట్‌లో ఉండగా సైబర్ క్రైమ్ పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. ఇమ్మడి రవిని పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు.ఇమ్మడి రవి నిన్ననే ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చాడు. కూకట్‌పల్లిలోని రెయిన్ విస్టా ఫ్లాట్‌లో ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతను కరేబియన్ దీవుల్లో ఉంటూ ఐ-బొమ్మ నిర్వహిస్తున్నాడు. అతడి స్వస్థలం విశాఖపట్నం. అతడి ఫ్లాట్ నుంచి పెద్ద మొత్తంలో హార్డ్ డిస్కులు, కంప్యూటర్లు, సినిమాలకు సంబంధించిన హెచ్‌డీ ప్రింట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అప్‌లోడ్ చేయడానికి సిద్ధంగా ఉన్న కొన్ని సినిమాల కంటెంట్‌ను హోల్డ్ చేశారు.

# రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

**హైదరాబాద్,నవంబర్15(జర్నలిస్ట్ వార్త):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌కు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

# పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్,నవంబర్15(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు రూ. 2.51 లక్షలు మేర లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, 289 రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లోనే ఉండిపోయినట్లు గుర్తించారు. అధికారుల అనుమతి లేకుండానే 19 మంది ప్రైవేటు వ్యక్తులు, అలాగే 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించారు. పలు కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని కూడా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా 13 మంది సబ్ రిజిస్ట్రార్ అధికారుల నివాసాల్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వారి ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# సిఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

**హైదరాబాద్,నవంబర్15(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో సమావేశమయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండగా, దేశ రాజధానిలో ముఖ్యమంత్రితో సీఈవో భేటీ అయ్యారు. తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి విన్ గ్రూప్ ఆసక్తి కనబరిచింది. ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు విన్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఇదిలా ఉండగా, అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిశారు.

# కూరగాయల సాగుకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ.24,000 వరకూ ఉంటాయి. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ.9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు-విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. సిద్దిపేట ములుగు, హైదరాబాద్ జీడిమెట్లలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నర్సరీలు ఈ ప్రాజెక్ట్ కోసం నాట్లు సిద్ధం చేస్తున్నాయి. రైతులకు అవసరమైన విత్తనాలను కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుంది. రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తి పెంచి మార్కెట్లలో ధరలను స్థిరంగా ఉంచేందుకు ఈ ప్రోత్సాహక పథకం కీలకమవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది.

## మృతుని కుటుంబాన్ని మంత్రి పొన్నం ఆదుకోవాలి

### బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్



**భీమదేవరపల్లి/నవంబర్15 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన బసవేని శ్రీనివాస్ ఇటీవల ఎల్కతుర్తి సిద్దిపేట హైవేపై టిప్పర్ లారీ ఢీకొట్టడంతో మృతి చెందాడు. శనివారం బాధిత కుటుంబాన్ని బిఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ మరణంతో వారి కుటుంబం నడివీధిన పడిందన్నారు. నేషనల్ హైవే ప్రభుత్వ పనికి సదరు కాంట్రాక్టర్ మట్టిలోడ్ తీసుకువెళ్లే క్రమంలో రోడ్డు ప్రమాదం జరిగిందని అన్నారు. ఈ ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, నేషనల్ హైవే కాంట్రాక్టర్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. మృతుని కుటుంబంలో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం, రూ. 50లక్షలు తక్షణ పరిహారం ఇవ్వాలని బీఎస్పీ పార్టీ పక్షాన కోరారు. వారికి న్యాయం చేయకపోతే బిఎస్పీ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. టిప్పర్ డ్రైవర్ల నిర్లక్ష్యం, నిద్ర లేకుండా ఎక్కువగా కాంట్రాక్టర్ పని చేయించడం వల్లే తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇందులో బీఎస్పీ సీనియర్ నాయకులు హనుమంతు, మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మిర్యాలపెంట గ్రామంలో సాగు రైతులకు కార్డుల పంపిణీ.

### -సేంద్రీయ ఎరువుల పట్ల ఏజెన్సీ రైతులకు అవగాహన కార్యక్రమం.-ఏఓ రాజు






**బయ్యారం/నవంబర్ 15(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామం ఇసుకమేధిని మండల వ్యవసాయ అధికారి రాజు వారి సిబ్బంది శనివారం సందర్శించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులను కలుసుకున్నట్లు వారు తెలిపారు. అకర్బన ఎరువుల వాడకాన్ని యూరియాను తగ్గించి, సమగ్ర పోషక నిర్వహణ, సేంద్రీయ ఎరువుల వాడకాన్ని వాడటం వల్ల భూమి సారవంతంగా మారి పంటల దిగుబడి ఎక్కువగా సాధించవచ్చు అని అన్నారు. సేంద్రీయ ఎరువులు ప్రోత్సహిస్తామనే ప్రతిజ్ఞ చేశారు. పంటల నమోదు,సమగ్ర ఎరువుల యజమాన్య పత్రం ద్వారా వారి గ్రామంలో యూరియాను పంపిణీ చేసినట్లు తెలిపారు. బయ్యారం వ్యవసాయ శాఖ అధికారి ఏఓ రాజు తమ ఇంటి వద్దకే కార్డుల పంపిణీని చెయ్యడం పట్ల రైతులు చాలా సంతోషంగా ఉన్నారని,ఈ విధానం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,అధికారులను రైతులు అభినందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ, తేజస్విని,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## బిర్సా ముండా ఆశయాలే స్ఫూర్తిగా పని చెయ్యాలి.

### -బెల్లయ్య నాయక్.



**బయ్యారం/నవంబర్ 15( జర్నలిస్ట్ వార్త):**
స్వాతంత్ర్య సమరయోధుడు, ఆదివాసీల ఆరాధ్య దైవం బిర్సా ముండా (బిర్సా భగవాన్)150వ జయంతి సందర్భంగా గాంధీభవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసి విభాగం అధ్యక్షులు,ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్,ఈ కార్యక్రమంలో బయ్యారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఆదివాసి గిరిజన కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న మెగా మెడికల్ హెల్త్ క్యాంపు

### ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్





**ఎల్కతుర్తి, భీమదేవరపల్లి/నవంబర్15 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈనెల17న మెగా మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నారు. మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాట్లను శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కాలేజీ సహకారంతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నారు. వైద్య శిబిరంలో అన్ని విభాగాల డాక్టర్లు అందుబాటులో ఉండనున్నారు. మెగా మెడికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి అప్పయ్య, జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేలు





**స్టేషన్ ఘన్ పూర్ /నవంబర్ 15(జర్నలిస్ట్ వార్త) :** స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గపరిధిలోని చిన్నపెండ్యా లగ్రామంలోని బివైజి గార్డెన్లో గ్రామానికి చెందిన బత్తుల రాణి- రాజన్ బాబు కూతురు నందిని-సంతోష్ కుమా ర్ ల వివాహ మహోత్సవ వేడుకలో వర్ధన్నపేట నియో జకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొని నూతనవధూవరులను ఆశీర్వదించినారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే ఎం ధర్మారావు నూత న వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మాజి ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినోబా భావే వర్ధంతి సందర్బంగా ఆయన ఆశయాలను స్మరించుకుందాం..



**బయ్యారం/ )నవంబర్ 15(జర్నలిస్ట్ వార్త):** వినోబా భావే వర్ధంతి సందర్భంగా సామజిక కార్యకర్త పులి మల్లయ్య శనివారం ఆయనను సేవలను స్మరించుకుందామన్నారు. భూధన్ ఉద్యమం కోసం చేసిన కృషి ఫలితంగా రామన్ మెగసెసే అవార్డును అందుకున్న మొదటి వ్యక్తి అన్నారు. ఆచార్య వినోబా భావే తన జీవితాంతం పేదలు,అణగారిన వర్గాలకు సేవ చేయడానికి,ప్రజలకు గొంతుక ఇవ్వడానికి అంకితం చేశారన్నారు. మహాత్మా గాంధీ అహింస,సమానత్వం యొక్క సిద్ధాంతాలను అయన సమర్థించారన్నారు. భూదాన ఉద్యమం(భూమి బహుమతి) కు ప్రసిద్ధి చెందిన వినోబా బావే 1983 లో మరణానంతరం ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించిందని ఈ సందర్బంగా పులి మల్లయ్య గుర్తు చేసుకున్నారు.

## తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న, సరికొండ అప్పలరాజు



**తల్లాడ/నవంబర్15(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు జన్మదిన సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుఘనంగా నిర్వహించుకొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరావు అలుపెరగని శ్రామికుడు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ దూరందరుడు అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ శాఖ విభాగం నుంచి తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో సేవలను తుమ్మల నాగేశ్వరావు అందిస్తున్నారని అలాంటి మంచి వ్యక్తిపై తెలంగాణ రాష్ట్ర ప్రజల యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆశిస్తూ తుమ్మల నాగేశ్వరావు చేసిన సేవలను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కొనియాడినారు ఈ వేడుకలలోనాయకులు కాంగ్రెస్ పార్టీ, కాప సుధాకర్, సరికొండ అప్పలరాజు, వైరా మార్కెట్ మాజీ చైర్మన్ వీరారెడ్డి, జక్కంపూడి కిషోర్, కృష్ణారెడ్డి , పొట్టేటి జనార్ధన్ రెడ్డి,అనిల్, అంజి,అందరి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేశ సమగ్రత కోసం పటేల్ ఆశయాలు మార్గదర్శకం

## కలెక్టర్ రిజ్వాన్ బాషా





**జనగామ/నవంబర్ 15 (జర్నలిస్ట్ వార్త):**
సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన ఐక్యత పాదయాత్రకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా శ్రీకారం చుట్టి, దేశ సమగ్రత%-%ఏకత్వం కోసం ప్రతి పౌరుడు పటేల్ చూపించిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. నెహ్రూ పార్క్లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐక్యత పాదయాత్రకు జెండా ఊపి ప్రారంభించారు.
కలెక్టర్ మాట్లాడుతూ
స్వాతంత్ర్యం అనంతరం సంస్థానాలను ఏకతాటిపైకి తెచ్చి భారతదేశాన్ని ఒక్కటిగా నిలిపిన నాయకుడు పటేల్ అనే విషయాన్ని గుర్తుచేశారు. ఆయన దృష్టి, ధైర్యం, పరిపాలనా దక్షత ఈ తరం యువతకు స్ఫూర్తి కావాలన్నారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం దేశాభివృద్ధికి ప్రజల బాధ్యతగా పేర్కొన్నారు. విద్యార్థులు, యువతతో కలిసి ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు.
మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ
దేశవ్యాప్తంగా ఐక్యత యాత్రలు జరుగుతున్న నేపథ్యంలో జనగామలో కూడా ఈ కార్యక్రమం ప్రజల్లో ఏకభారత%-%శ్రేష్ఠభారత స్ఫూర్తిని విస్తరించడానికేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఆర్డీవో గోపీరామ్, ఎంఆర్ఓ హుస్సేన్, నామినేటెడ్ సభ్యులు, మహిళా సంఘాలు, ఎన్ఎస్ఎస్%-%ఎన్సీసీ వాలంటీర్లు, యువజన సేవా సంస్థలు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.









## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**రాయపర్తి/నవంబర్ 15(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని సెయింట్ మేరీ హై స్కూల్ పాఠశాలలో చిల్డ్రన్స్ డే ను పురస్కరించుకుని శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈవోగా సాయి కృష్ణ, ఎంఈఓ గా రాధాకృష్ణ, హెడ్మాస్టర్ గా ప్రశస్వి, ఉపాధ్యాయులుగా సహస్వి,శివ,శ్రీవల్లి, సాహిని,కిరణ్, శివ,సతీష్,శివరాజ్, పాఠశాల డైరెక్టర్ లుగా హర్షవర్ధన్,ముకేష్,నిషిత్, వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్,శిబ్ పాల్, ప్రధానోపాధ్యాయుడు సోమన్న,డైరెక్టర్లు వెంకట్ రెడ్డి,రవీనా రాజ్,రమేష్,సుధాకర్,ప్రవీణ్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు.

**బయ్యారం/నవంబర్ 15(జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ఆదివాసి సంఘాల రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ తెలంగాణ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదివాసి సంఘాల రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పూనెం శ్రీనివాస్ చైర్మన్ పాల్గొని బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ 18వ శతాబ్దంలోనే క్రైస్తవ మిషనరీల పై విరుచుకుపడిన గిరిజన విప్లవ శంఖం!రౌద్ర రూపమెత్తిన కొదమ సింహం ఎరుపెక్కిన అరణ్య నేత్రం మత మార్పిడి గ్యాంగుల కు వెన్నులో వణుకు పుట్టించిన ఆదివాసి సింహం! రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు సింహస్వప్నం బిర్సా ముండా రాజ్యాన్ని ఏర్పాటుకు ఉద్యమించిన మహానేత చిత్రపటానికి పార్లమెంట్ సెంట్రల్ హాల్లో చిత్ర పటానికి స్థానం సంపాదించుకున్న జార?ండ్ విప్లవ కెరటం ముండా ఆదివాసీల ఆరాధ్య దైవం వారి ఉద్యమాలే భారత దేశానికి స్ఫూర్తి అక్రమ మతమార్పిడుల పై పోరాడ కారాగారంలో 21సంవత్సరంలోనే అసువులు బాసిన ఆదివాసి విప్లవ వీరుడికి ఘన నివాళులు అర్పించారు..



నాన్ ట్రైబల్ మతాలు వద్దు, ఆదివాసిలు పూజించేటటువంటి ప్రకృతి పంచభూతాలు ముద్దు అని, అమాయక ఆదివాసీలను మతాల పేరుతోటి గ్రామాల్లోకి చొరబడి,మార్చి,శాంతియుతంగా ఒకే తాటి,మాట మీద సంస్కృతి సాంప్రదాయాలు ఆచరిస్తూ జీవిస్తున్న ఆదివాసీలను విభజించి పాలించి వేరుచేస్తున్నారని, భూములు,నీరు, అడవిని ప్రకృతి సంపదను దోచుకు వెళు న్నారని మన సత్య, ధర్మబద్ధమైన జీవన విధానమే ముద్దు అని విరోచిత పోరాటం చేసి వీరమరణం పొందిన భగవాన్ బిర్సా ముండా వీరునికి విప్లవ జోహార్లు
అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం విరోచిత పోరాటాలకు భయపడి భయంతో చట్టాలు చేసింది,నేడు మనం అనుభవిస్తున్న చట్టాలు వారి యొక్క పోరాట ఫలితమే వారి యొక్క నెత్తుటి మరకలే నేడు అనుభవిస్తున్న ఫలాలు హక్కులు, ఇది చరిత్ర చెబుతున్న సత్యం , మన ఆదివాసి ఆచార్య వ్యవహారాలు,సంస్కృతి సాంప్రదాయాలు పాటించకుంటే నేడు చట్టాలు వచ్చేవి కావు,హక్కులు దక్కేవి కావు,మనం మన సంస్కృతి సాంప్రదాయాలు పాటించకపోవడం అంటే వీరుల పోరాటాన్ని విస్మరించడమే,వారి ఆత్మలు గోసిస్తాయి, అదే స్ఫూర్తిగా తెలంగాణ రాష్ట్రంలోని లంబాడి/బంజారాలకు ఎస్టీ రిజర్వేషన్ రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఉద్యమంలో ఆదివాసి సమాజం ముందుకు సాగి మన రిజర్వేషన్ కాపాడుకోవాల్సిన బాధ్యత ఆదివాసికర్షకులు,కార్మికులు, ఉద్యోగులు,నిరుద్యోగులు యువత పైన ఉన్నదని వారన్నారు.
ఈ కార్యక్రమంలో వర్స ప్రకాష్ బయ్యారం మండల జేఏసీ చైర్మన్, అలెం కృష్ణ,జేఏసీ వైస్ చైర్మన్,ఈసం వెంకన్న జేఏసీ నాయకులు, మంకిడి సురేష్, మెస్సు రాజశేఖర్,ఇర్ప రాజేష్, అలెం,హరీష్, చాట్ల సంపత్, కోర్స నరేష్, వట్టం శ్రీను, అలెం బిక్షం, చీమల కృష్ణ ,చీమల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అక్రమ రవాణాకు నియంత్రణకు చెక్ పోస్ట్

### - పౌర సరఫరాల శాఖ డిటి విజయ్ బాబు




**ముదిగొండ/నవంబర్15 (జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రానికి అక్రమంగా ధాన్యం రవాణా కాకుండా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని పౌర సరఫరాల శాఖ డిటి విజయ్ బాబు తెలిపారు. శనివారం పౌర సరఫరాల శాఖ డిటి విజయ్ ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ డిటి విజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తున్న నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా ధాన్యం రవాణా జరుగుతుందని, దీనిని అరికట్టేందుకు జిల్లా సరిహద్దు వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఏపీ నుంచి అక్రమంగా ధాన్యం రవాణా చేయడానికి వీలు లేదని, 24 గంటల పాటు అధికారులు చెక్ పోస్ట్ వద్ద కాపలా కాస్తున్నారని, అక్రమంగా ధాన్యం రవాణా చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు వాహనం, ధాన్యం సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాపా సుధాకర్ ఆధ్వర్యంలో తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు




**తల్లాడ/నవంబర్ 15(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం తల్లాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి తుమ్మల నాగేశ్వరరావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ని ఉద్దేశించి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరరావు అలుపెరగని శ్రామికుడు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ రాజకీయ దురంధరుడు అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వ్యవసాయ శాఖ విభాగం నుంచి తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో సేవలను తుమ్మల నాగేశ్వరరావు అందిస్తున్నారని అలాంటి మంచి వ్యక్తి పై తెలంగాణ రాష్ట్ర ప్రజల యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆశిస్తూ తుమ్మల నాగేశ్వరావు, చేసిన సేవలను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కొనియాడినారు. ఈ జన్మదిన వేడుకల కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు వారు అందరూ ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ మాజీ చైర్మన్ వీరారెడ్డి, జోసెఫ్, రాయల రాము, దీవె లకృష్ణయ్య, మల్లికార్జునరావు, సామినేని రామ్ అప్పారావు,దిరిశాల సత్యనారాయణ, ,పొట్టేటి జనార్దన్ రెడ్డి,జక్కంపూడి కిషోర్, సరికొండ అప్పలరాజు ఆనప అనిల్, కటికి కిరణ్, నాగుల, ప్రసాద్, మీరా,అంజి,పాల్గొన్నారు.


# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితి లలో ఉపేక్షించేది లేదు

### -జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు

**సత్తుపల్లి/నవంబర్15(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ, సత్తుపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి మందా శివ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా మాట్లాడుతూ ఢిల్లీలో ప్రాణాలు కోల్పోయిన భారతీయులకు నివాళు లర్పిస్తున్నామని, తీవ్రవాదం ఏ రూపంలో ఉన్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని, తీవ్రవాదాన్ని తుదముట్టిస్తామనన్నారు. ఢిల్లీ బాంబు



పేలుళ్ల విషయంలో దర్యాప్తు సంస్థలు నివ్వెరపోయే నిజాలను వెల్లడిస్తున్నాయని తీవ్రవాదుల మూలాలు ఖమ్మం జిల్లా నిజామాబాద్ ప్రాంతాలలో కూడా ఉన్నాయని వెల్లడిస్తున్నాయన్నారు. కాబట్టి ప్రజలకు కొంత జాగ్రత్తగా ఉండాలని కోరారు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఉచ్చులో పడొద్దొన్నారు , అదేవిధంగా హిందూ యువతల విషయంలో కూడా హిందువులందరూ జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. పాకిస్తాన్ ప్రేరేపిత కొంతమంది యువకులు హిందూ అమ్మాయిలను టార్గెట్ చేసుకొని ప్రేమ పేరుతో మోసం చేస్తున్నారన్నారు ఖమ్మంజిల్లాలో కొంత స్లీపర్ సెల్స్ రూపంలో పనిచేస్తున్నాయని, డ్రగ్స్, గంజాయి సరఫరా జరుగుతున్నాయన్నారు, ఇదే విషయాన్ని అనుమానిస్తూ ఖమ్మం సీపీ కి, తెలంగాణ డిజిపి కి వినతి పత్రం ఇచ్చామని, అదేవిధంగా కాటన్ సెర్చ్ లు నిర్వహించాలని కోరామన్నారు.
భారతీయ జనతా పార్టీ ప్రజలకు అండగా ఉంటుందన్నారు, అదేవిధంగా ప్రజలకు ఏ అనుమానం వచ్చిన పోలీస్ వారికి గాని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు నాయకులకు కూడా సమాచారం అందించాలన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాల నాగ సురేందర్ రెడ్డి , సాయి , శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**వైరా/నవంబర్15(జర్నలిస్ట్ వార్త):** వైరాలో కమ్మవారి కళ్యాణ మండపము నందు నాగబత్తిని భాస్కరరావు , కుమారుడి వివాహ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ,వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావునూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట కృష్ణార్జున మాజీ జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ షేక్ సైదా ,సింగవరపు నరేష్ , నారపోగు ప్రసాద్, రవి బాబు,తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహాసభ వాల్పోస్టర్ ఆవిష్కరణ



**రాయపర్తి/నవంబర్ 15(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఈనెల21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం,తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11 వార్షికోత్సవ మహాసభ వాల్ పోస్టర్ ను శనివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పల్లెకు ముదిరాజు జెండా ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండా అని అన్నారు. రాష్ట్రంలో బిసిడి లో ఉన్న ముదిరాజులను బిసిఏలోకి మార్చాలని అన్నారు. గౌడ కులస్తులు, నేతన్నలకు 50 సంవత్సరాల వృద్ధాప్య పింఛన్ ను 50 సంవత్సరాలు దాటిన మత్స్యకారులకు ఇవ్వాలని అన్నారు. తెలంగాణ మత్స్యశాఖకు 3000 కోట్లు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలి,మత్స్యకారులకు చేప పిల్లలకు బదులు సొసైటీలకు రైతు భరోసా లాగా డబ్బులు కేటాయించి ఇవ్వవలెను ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్,తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి కనుకుట్ల లక్ష్మీనారాయణ,మండల ఉపాధ్యక్షులు కనుకుట్ల యాకయ్య ముదిరాజ్,రాయపర్తి సొసైటీ కార్యదర్శి చెవు యాకయ్య ముదిరాజ్ కొల్లంపల్లి సొసైటీ అధ్యక్షులు మిట్టపల్లి వెంకటనాదం ముదిరాజ్ దొంతర బోయిన మహేందర్ ముదిరాజ్ కుక్కల సురేష్ ముదిరాజ్ మైలారం సొసైటీ ప్రధాన కార్యదర్శి బోయిన కుమార్ ముదిరాజ్ మరియు అశోక ముదిరాజ్ ముద్రబోయిన కొమురయ్య ముదిరాజ్ ముద్రబోయిన రాజు ముదిరాజ్ ముద్ర బోయిన నరేష్ ముదిరాజ్ ఊగ ప్రభాకర్ ముదిరాజ్ బండారి దినేష్ ముదిరాజ్ మహంకాళి యాకయ్య ముదిరాజ్ కుక్కల సతీష్ ముదిరాజ్ బండారి శ్రీకాంత్ ముదిరాజ్ పులిగుజ్జు దినేష్ ముదిరాజ్, ముద్ర బోయిన విష్ణు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం జాతిని జాగృతం చేసింది.

### -జాతి సమైక్యతను పెంచింది. -వందేమాతర గీతానికి 150 ఏళ్లు అయిన సందర్భంగా అవగాహన పోటీలు






**సత్తుపల్లి/నవంబర్15(జర్నలిస్ట్ వార్త)**
బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతానికి 150 ఏళ్ళు అయిన సందర్భంగా హైదరాబాదుకు చెందిన గాంధీ విజ్ఞాన్ ప్రతిస్టాన్, గాంధీ గ్లోబల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 14న8,9,10తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు శనివారం భక్త రామదాసు కళాక్షేత్రంలో బహుమతులు అందజేశారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ అతిథులుగా బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో వందేమాతరం జాతిని జాగృతం చేసింది. జాతీయ ఐక్యతకు దోహదపడింది. దేశ ప్రజలను ఏకతాటిపై నడిపింది. దేశ ప్రజల మధ్య ఐక్యత ,ప్రేమ, తదితర విలువలు బలపడ్డాయని పేర్కొన్నారు.

**విశ్వశాంతి లో 8 మందికి బహుమతులు.**

"భారత దేశాన్ని జాగృతం చేసిన వందేమాతరం– జాతీయ సమైక్యత " అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో సత్తుపల్లి డివిజన్ నుంచి విశ్వశాంతి విద్యాలయానికి చెందిన 8,9 తరగతులకు చెందిన 8 మంది బహుమతులు సాధించారు. వారిలో వెన్నెల, ఉష్రశ్రీ, నాగ రక్షిత, వైష్ణవి, కావ్య , నాగ వర్షిని, మానస, మైత్రి విజేతలుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. కార్యక్రమంలో గాంధీ విజ్ఞాన్ ఫౌండేషన్, గాంధీ గ్లోబల్ ఫౌండేషన్ నిర్వాహకులు సంజీవరెడ్డి, సంతోష్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలి


### నవంబర్ 19 మహా ధర్నాను విజయవంతం చేయండి

**వర్ధన్నపేట/ నవంబర్ 15 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, నల్గొండ మాజీ ఎంపీ అమరజీవి భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు నామకరణం చేయాలని, సూర్యాపేట జిల్లాకు బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 19న హైదరాబాద్ ఇందిరా పార్క్లో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఎంసిపిఐ(యు) పార్టీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంసిపిఐ(యు) వరంగల్ డివిజన్ కార్యదర్శి మంద రవి మాట్లాడుతూ నల్గొండ, సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడతో పాటు ఖమ్మం, వరంగల్ ఎగువ ప్రాంతాల్లో సాగునీరు, త్రాగునీరు తీవ్రంగా కరువై ఉన్న నేపథ్యంలో 1996లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు శంకుస్థాపన జరిగిందని గుర్తుచేశారు. ఆ కాలువ పూర్తి కావడానికి నిరంతరం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి మాత్రమేనన్నారు.
ఇటీవల సూర్యాపేటకు చెందిన దామోదర్ రెడ్డి




సంతాప సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన పేరును కాలువకు పెట్టాలని ప్రకటించడం సరికాదని తెలిపారు.
దామోదర్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు తానే బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలని పలుమార్లు చెప్పిన విషయం మరిచిపోయారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునపరిశీలించి, రైతాంగం కోసం నిరంతరం పోరాడిన బి.ఎన్.రెడ్డి పేరును కాలువకు నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొత్తూరు కరుణాకర్, సహాయ కార్యదర్శి ఉడత గణేశ్, మంద రమేష్, మంద బాబు, ఉడత బిక్షపతి, ఎండి షాజ్ మియా, గజ్జల రాజు, అమరాతి యాదగిరి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్





**రాయపర్తి/నవంబర్ 15(జర్నలిస్ట్ వార్త):** బాధితకుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఎల్లపుడూ అండగా ఉంటుందని ఆ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రానికి చెందిన ఆకారపు కమలమ్మ,మెండే వెంకన్న, చిన్నాల ఉప్పలయ్య కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,లేతాకుల రంగా రెడ్డి,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్,సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఎండీ అక్బర్, చిన్నల ఉప్పలయ్య, పోగులకొండ వేణు, చందు మల్లేష్, గుడ్లు గురునాథం, ఎనగందుల యాదగిరి, బల్లెం యాదగిరి, చందు లక్ష్మన్, కుంట రాంబాబు, నారగోని సామ్ ప్రసాద్, కాస్రబోయిన సంబరాజ్, భోజ్యా నాయక్, మైస వెంకటేశం, ఎండీ యకూబ్, గారే విష్ణు,తదితరులు పాల్గొన్నారు

## ప్రీ ప్రైమరీ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ




**రాయపర్తి/నవంబర్ 15(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలంలోని కొత్తూరు గ్రామంలోని ప్రీ ప్రైమరీ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదుల నిర్వహణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బిల్లా రాజేంద్రప్రసాద్, కందగడ్డ శ్రీనివాస్,చారి,జ్యోతి, సురేఖ, ప్రీ ప్రైమరీ పాఠశాల టీచర్ అనిత, ఆయా రజిని తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం

## -రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు





**ఖమ్మంబ్యూరో/నవంబర్15 (జర్నలిస్ట్ వార్త):** నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలిలిఖమ్మం లకారం ట్యాంక్ బండ్ లో చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి తుమ్మలపరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం మెరుగుగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.

మంత్రి, శనివారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని లకారం ట్యాంక్ బండ్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో అంతర్గతంగా పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉందని, పారిశుద్ధ్య నిర్వహణలో స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని అన్నారు.

గోల్లపాడు ఛానల్, లకారం చెరువు, డంపు యార్డ్, కలెక్టరేట్, బస్టాండ్ పరిస్థితులను అప్పటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేసుకుని బాగు చేయడం జరిగిందని అన్నారు. రోడ్ల విస్తరణకు ప్రజలు సహకరించాలని, రోడ్ల విస్తరణతో అభివృద్ధి వేగంగా జరుగుతుందని, వ్యాపారాలు బాగుపడతాయని అన్నారు. లకారం చెరువు బాగు చేస్తే ఖమ్మం నగర ప్రజలకు సాయంత్రం సమయంలో ఆహ్లాదంగా గడిపేందుకు ఒక వేదిక దొరికిందని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సైతం అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్లాస్టిక్, చెత్త మురికి కాలువలో వేయడం ద్వారా దోమలు వ్యాప్తి చెంది, మన పిల్లలకే డెంగ్యూ వంటి రోగాలు వస్తున్నాయని, మన సంపాదన మొత్తం ఆస్పత్రుల పాలు అవుతున్నదని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి తెలిపారు.

మన పిల్లలను బాగా చదివించుకోవాలని, ఇక్కడ మంచి రెసిడెన్షియల్ పాఠశాలలు, వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ధంసలాపురంకు మురుగునీరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లకారం ట్యాంక్ బండ్ లో మంత్రి చేతుల మీదుగా చేప పిల్లలు విడుదల చేయడం సంతోషంగా ఉందని అన్నారు. మత్సకారులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో చేప పిల్లలు విడుదల చేస్తుందని అన్నారు. లకారం లో 82500 చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 3.5 కోట్ల చేప పిల్లలను నీటి వనరుల్లో 224 మత్స్యకార సహకార సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేస్తున్నామని తెలిపారు. చెరువులో విడుదల చేసే చేప పిల్లలకు సరైన సమయంలో ఫీడ్ అందే విధంగా చూడాలని, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఖమ్మం నియోజక వర్గం పరిధిలో 17 లక్షల చేప పిల్లలను ఉచితంగా విడుదల చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. చేప పిల్లల విడుదల కార్యక్రమం ద్వారా మార్కెట్లో చేపల లభ్యత పెరుగుతుందని, ప్రజలకు మంచి ప్రోటీన్ ఫుడ్ అందుతుందని, దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ మత్స్యకార సహకార సంఘాలు ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ప్రమాదాల్లో మృతిచెందిన మత్స్య కార్మికులు కొత్తగూడెం, ధాంసలాపురం కు చెందిన కనకయ్య, రఘునాధపాలెం కు చెందిన మంగయ్య కుటుంబాలకు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్ క్రింద రూ. 5 లక్షల చొప్పున భీమా చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జ్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ డా. పి. శ్రీజ, డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, స్థానిక కార్పొరేటర్ కృష్ణ, ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్ హన్మంతరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రామ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మంబ్యూరో /నవంబర్15(జర్నలిస్ట్ వార్త):**
మానవ జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మధుమేహం - ఆరోగ్యకరమైన జీవన శైలిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధుమేహం సైలెంట్ కిల్లర్ లాంటిదని, దీని నుంచి చిన్న, చిన్న జాగ్రత్తలు పాటించి మనల్ని, మన సన్నిహితులను కాపాడుకోవచ్చని అన్నారు. షుగర్ ను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయని, షుగర్ శరీరంలో అన్ని అవయవాలను పాడు చేస్తుందని అన్నారు.ప్రతిరోజు కనీసం అరగంట సమయం నడకకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. షుగర్ నియంత్రణకు వైట్ రైస్ స్వీకరణ తగ్గించాలని, మన ఆహారంలో ఫ్రై ఐటెమ్స్ లేకుండా చూసుకోవాలని, మన పూర్వీకులు తినే రాగులు, జొన్నలు, చిరు ధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవాలని అన్నారు.

చిన్నపిల్లల్లో కూడా మధుమేహం వస్తుందని, పిల్లలు ఎక్కువగా ఫోన్ వాడకుండా ఔట్ డోర్ గేమ్స్ ఎక్కువ ఆడాలని అన్నారు.

దైనందిన జీవితలో మనం చేసే స్వల్ప మార్పులతో మన ఆరోగ్యం బాగు పడుతుందని, భవిష్యత్తులో డయాలసిస్, గుండె సంబంధిత చికిత్సలు చేసుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. ప్రజలు రెగ్యులర్ గా షుగర్, బీపి చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ మధుమేహం వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 55 వేల 829 మంది షుగర్ పేషెంట్ లను గుర్తించి మందులు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని అన్నారు.

డిప్యూటీ డీఎంహెచ్ఓ చందు నాయక్ మాట్లాడుతూ మధుమేహం వచ్చిన 100 మందిలో 50 మంది నిర్ధారణ కాకపోవడం, తగిన జాగ్రత్తలు మందులు వాడకపోవడం వల్ల తీవ్రంగా ఆరోగ్యం దెబ్బతింటున్నారని అన్నారు. మన ఆహార అలవాట్లు మార్చుకొని షుగర్ వ్యాధి నియంత్రించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి మండలంలో మధుమేహం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు ఉదయం కనీసం అరగంట సమయం వాకింగ్ చేయాలని, అన్నం తగ్గించాలని, చిరు ధాన్యాలు, కూరగాయలు ఎక్కువగా స్వీకరించాలని అన్నారు.

అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లో జిల్లా కలెక్టర్ వైద్య పరీక్షలు చేయించుకొని మహిళా మార్ట్ ద్వారా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆరోగ్యకరమైన సహజసిద్ధమైన ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్ ను సందర్శించారు. అంతకుముందు ఎస్.ఆర్. గార్డెన్స్ నుండి కలెక్టరేట్ వరకు మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లు ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు.

ఉదయం డయాబెటిస్ రోగులకు కలెక్టరేట్ లో వైద్య పరీక్షలు చేసి సంబంధిత డాక్టర్లచే మధుమేహం రాకుండా, వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన నియంత్రణ జాగ్రత్తలపై పూర్తిగా అవగాహన కల్పించారు.

సమాచార శాఖ సాంస్కృతిక సారధి కళాకారులచే మధుమేహం, ఆరోగ్యకరమైన జీవన శైలిపై ఆట, పాటల ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారులు డా. గణేష్, డా. సీతారాం, డా. వేణుగోపాల్, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఫ్యాకల్టీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ అనుచరులు హిందూపురం వైసీపీ ఆఫీసును ధ్వంసం చేశారు: జగన్

**అమరావతినవంబర్15(జర్నలిస్ట్ వార్త):**
హిందూపురంలోని వైసీపీ కార్యాలయంపై జరిగిన దాడిని ఆ పార్టీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. ఇది కేవలం తమ పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి కాదని, ప్రజాస్వామ్యంపైనే జరిగిన ఒక క్రూరమైన దాడి అని ఆయన అభివర్ణించారు. టీడీపీ నేతలు, బాలకృష్ణ అనుచరులు సాగించిన ఈ దౌర్జన్యం అత్యంత హేయమైన, ఆటవిక చర్య అని మండిపడ్డారు. రాజకీయ పార్టీలే కార్యాలయాలను ధ్వంసం చేయడం, ఫర్నిచర్‌ను పగలగొట్టడం, కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడటం వంటివి ప్రజాస్వామ్య విలువలు ప్రమాదకర స్థాయిలో పతనమయ్యాయనడానికి నిదర్శనమని జగన్ ట్వీట్ చేశారు. ఈ దాడి సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత ఆందోళనకరమని జగన్ విమర్శించారు. వారి నిశ్శబ్దం కేవలం నిర్లక్ష్యం కాదని, అది ఒక హెచ్చరిక అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతల వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు తన రాజకీయ ప్రయోజనాల కోసం, రాజకీయ అజెండా కోసం బహిరంగంగా దుర్వినియోగం చేస్తున్నారనడానికి ఈ ఘటనే నిలువెత్తు సాక్ష్యమని ఆరోపించారు.

పోలీసుల ప్రేక్షకపాత్ర వెనుక ప్రభుత్వ పెద్దల అండదండలు స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శించారు.హిందూపురంలో టీడీపీ ప్రదర్శించిన ఈ క్రూరత్వం, చంద్రబాబు నాయకత్వం ఏ విధంగా గుంపులను రెచ్చగొడుతుందో, హింసను ఎలా ప్రోత్సహిస్తుందో స్పష్టం చేస్తోందని జగన్ పేర్కొన్నారు. భయం, దౌర్జన్యాలతో రాజకీయ ప్రత్యర్థులను అణచివేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. ఒక ప్రభుత్వం తన ప్రత్యర్థుల ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులను కూడా కాపాడలేనప్పుడు, ఇక పాలన గురించి మాట్లాడే నైతిక హక్కును పూర్తిగా కోల్పోయినట్టేనని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది కేవలం వైసీపీ కార్యాలయంపై జరిగిన దాడి కాదని, ప్రజాస్వామ్యాన్ని, రాజకీయ స్వేచ్ఛను విశ్వసించే ప్రతి పౌరుడిపై జరిగిన దాడిగా భావిస్తున్నామని జగన్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

## పెరుగుతున్న వినియోగాన్ని బట్టి విద్యుత్ సబ్ స్టేషన్లు

### . ఎన్పిడిసిఎల్ స్టేషన్ ఘనపూర్ డిఈ వై రాంబాబు



**స్టేషన్ ఘన్ పూర్/నవంబర్ 15 (జర్నలిస్ట్ వార్త) :**
పెరుగుతున్న వినియోగాన్ని బట్టి విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎన్పిడిసిఎల్ స్టేషన్ ఘనపూర్ డిఈ వై రాంబాబు అన్నారు. రాజవ రం సెక్షన్ చిల్పూర్ మండలంలోని లింగంపల్లి, నష్కల్ గ్రామాల్లో శనివారం నూతన 33/11కేవి విద్యుత్ ఉప కేంద్రాల నిర్మానానికి డిఈ ఆపరేషన్ స్టేషన్ ఘనపూర్ (టిజిఎన్పిడిసిఎల్) ఎలిశెట్టి రాంబాబు స్థలాన్ని పరిశీ లించారు.ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలో రానున్న రోజుల్లో లో ఓల్టేజ్,ఓవర్లోడ్ సమస్యలు తలెత్తకుండా పెరుగుతున్న విద్యుత్ వినియోగానికిసరిపడా విద్యుత్ ఉప కేంద్రాల ను నిర్మించడానికి ఉన్నతాధికారుల సహకారంతో ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు.అందుకు ఇప్పటి వరకే నిర్మాణ దశలో ఉన్నా చిల్పూర్ మండలంలోని కొండాపూర్, జాఫర్గడ్ పరిధిలోని సాగరంతో పాటు మిగతా ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి 33/11కేవి సబ్ స్టేషన్లునిర్మించి డివిజన్ పరిధిలో నిరంతరా విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళు ‌న్నా మన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఏడిఈ ముంతాజ్ హుస్సేన్,ఏఈఆపరేషన్ రాజవరం గోలి లక్ష్మీనారాయ ణ,విద్యుత్ సిబ్బంది లైన్ ఇన్స్పెక్టర్ నీలం ఐలేష్, అశోక్,రమేష్ స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా పాస్టర్ సుమన్ జన్మదిన వేడుకలు



**వర్ధన్నపేట/నవంబర్ 15(జర్నలిస్ట్ వార్త):** పాస్టర్ సుమన్ జన్మదిన వేడుకలను నల్లబెల్లి గ్రామంలోని తమ నివాసంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కుటుంబసభ్యులు, సంఘస్తులు కేకు కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఏలియా, స్వరూప బాబు, రజిత కుమార్, గోలి పూలమ్మ, కృష్ణవేణి దయాకర్, క్రిస్టఫర్ పుల్లమ్మ, మనీలా ప్రేమ నందం, సౌజన్య, శ్రీనివాస్ విజయ రాణి, యుహిత, చక్కని,చంటి, జాయ్, టోనీ ఫ్రైస్ తదితరులు పాల్గొన్నారు.